ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 28.11.2025 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు కర్ణాటక, ఉడిపిలోని శ్రీ కృష్ణ మఠాన్ని సందర్శించి , లక్ష కాంత గీత పారాయణ కార్యక్రమంలో పాల్గొంటారు.

2. ఇండో-పసిఫిక్ గ్లోబల్ సౌత్‌లో వున్న పలు దేశాలు భారతదేశాన్ని విశ్వసనీయ భాగస్వామిగా చూస్తున్నాయని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.

3. గోవాలో జరుగుతున్న 56వ అంతర్జాతీయ భారత చనలచిత్ర మహోత్సవం ఈరోజుతో ముగుస్తోంది.

4. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన 'దిత్వ' తుఫాను తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, పుదుచ్చేరి వైపు పయనిస్తోందని భారత వాతావరణ శాఖ తెలిపింది.

**PM VISIT- KARNATAKA AND GOA**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు కర్ణాటక, గోవా రాష్ట్రాలలో పర్యటిస్తారు. కర్ణాటక, ఉడిపిలోని శ్రీ కృష్ణ మఠాన్ని సందర్శించి , లక్ష కాంత గీత పారాయణ కార్యక్రమంలో మోదీ పాల్గొంటారు. కృష్ణుడి గర్భగుడి ముందు ఉన్న సువర్ణ తీర్థ మంటపాన్ని ప్రారంభిస్తారు . అనంతరం ప్రధానమంత్రి సార్థ పంచశతమానోత్సవం సందర్భంగా గోవాలోని శ్రీ సంస్థాన్ గోకర్ణ పార్తగలి జీవోత్తమ మఠం 550వ వార్శికవత్సవ వేడుకల్లో పాల్గొంటారు. మఠంలో కాంస్యంతో తయారు చేసిన 77 అడుగుల శ్రీరాముడి విగ్రహాన్ని ఆవిష్కరించి , రామాయణ థీమ్ పార్క్ గార్డెన్‌ను

ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా , ప్రధానమంత్రి సభను ఉద్దేశించి ప్రసంగించి , ప్రత్యేక పోస్టల్ స్టాంపును, స్మారక నాణాన్ని విడుదల చేస్తారు.

NSD

**PRESIDENT LUCKNOW**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము లక్నోలో జరుగుతున్న భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ వజ్రోత్సవ ముగింపు వేడుకల్లో పాల్గొంటారు. 61 సంవత్సరాల విరామం తర్వాత , లక్నోలో ఈ కార్యక్రమం జరుగుతోంది. మన దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి సుమారు 33 వేల మంది స్కౌట్స్, గైడ్స్, రోవర్స్, రేంజర్స్ , మాల్దీవులు, నేపాల్, శ్రీలంక, సౌదీ అరేబియాతో సహా ఆసియా-పసిఫిక్ ప్రాంతం నుండి 1,500 మందికి పైగా యువ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. అలాగే బ్రహ్మ కుమారీస్ వార్షిక ఇతివృత్తం ప్రపంచ ఐక్యత - ట్రస్ట్ కోసం ధ్యానం ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్రపతి పాల్గొంటారు.

**NSD**

**RAJNATH CDD**

ఇండో-పసిఫిక్ గ్లోబల్ సౌత్‌లోని పలు దేశాలు భారతదేశాన్ని విశ్వసనీయ భాగస్వామిగా చూస్తున్నాయని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. చాణక్య డిఫెన్స్ డైలాగ్ ( CDD) 2025లో ప్రసంగిస్తూ రాజ్ నాథ్ సింగ్... ఈ మారుతున్న ప్రపంచంతో పాటు మన దేశ స్థానం కూడా మారుతోందని అన్నారు. విస్తరిస్తున్న ఆర్థిక వ్యవస్థ , అత్యాధునిక సాంకేతిక పురోగతి , సూత్రబద్ధమైన దౌత్యంపై స్థిరమైన నిబద్ధత కారణంగానే మనం సమతుల్య మైన, స్థిరత్వమైన బాధ్యతాయుతమైన స్వరంగా ఎదగగలిగామని చెప్పారు. శక్తివంతమైన, సురక్షితమైన అభివృద్ధి చెందిన భారత్ అనే ఇతివృత్తంతో CDD-2025 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

**NSD**

**GOYAL- FICCI (EARLY)**

ఆత్మనిర్భర్ భారత్ ఇప్పుడు ఒక సామూహిక జాతీయ లక్ష్యంగా మారిందని, ప్రతి దేశస్థుడు ఈ

లక్ష్యం ప్రయాణంలో తమ వంతు కృషి చేస్తున్నారని కేంద్ర వాణిజ్యం పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ అన్నారు. ఈరోజు న్యూ ఢిల్లీలో పరిశ్రమల మండలి FICCI (ఫిక్కీ) 98వ వార్షిక సర్వసభ్య సమావేశంలో గోయల్ ప్రసంగిస్తూ... ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్వయం-ఆధారిత స్ఫూర్తిని భారతదేశ ఆర్థిక ప్రగతికి కేంద్రంగా తీసుకువచ్చారని గోయల్ అన్నారు.

**బైట్ - పియూష్ గోయల్**

విదేశీ వాణిజ్య ఒప్పందం వ్యాపార పరిధిని, పెట్టుబడిని పెంచడంలో సహాయపడిందని గోయల్ అన్నారు. దేశంలో పరిశోధన, అభివృద్ధి ఆవిష్కరణ రంగం వేగంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. యువతలో అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలలో నైపుణ్యాన్ని పెంచడంపై దృష్టి సారించడం మన దేశ ఆర్థిక వ్యవస్థకు 'గేమ్ ఛేంజర్' కాగలదని గోయల్ పేర్కొన్నారు.

**NSD**

## PM – CHHATTISGARH

ప్రధానమంత్రి నరేంద్రమోడీ రేపటి నుండి రెండు రోజుల పాటు ఛత్తీస్‌గఢ్‌లో పర్యటి స్తారు. 60వ డైరెక్టర్ జనరల్స్, ఇన్‌స్పెక్టర్ జనరల్స్ ఆఫ్ పోలీస్ సమావేశంలో పాల్గొంటారు. రాయ్‌పూర్‌లో మూడు రోజుల పాటు జరిగే ఈ సమావేశం లో ఇప్పటి వరకు కీలక సవాళ్లను పరిష్కరించడంలో పోలీసులు సాధించిన పురోగతిని సమీక్షించడం , వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా సురక్షిత భారత్‌ను నిర్మించేందుకు ఒక ప్రణాళికను రూపొందిస్తారు. విశిష్ట సేవలు అందించిన వారికి రాష్ట్రపతి పోలీసు పతకాలను నరేంద్రమోదీ ప్రదానం చేస్తారు. ఈ సమావేశంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, ఉన్నతాధికారులు పాల్గొంటారు.

NSD

**IIFI**

గోవాలో జరుగుతున్న 56వ భారత అంతర్జాతీయ చనలచిత్ర మహోత్సవం ఈరోజుతో ముగుస్తోంది. ఈ ముగింపు వేడుకలో నటుడు ధర్మేంద్రకు నివాళులర్పిస్తారు. నవంబర్ 20న

ప్రారంభమైన ఈ ఉత్సవం, ప్రపంచ సినిమా రంగంలో అత్యుత్తమ చిత్రాలను ప్రదర్శిస్తూ , 81 దేశాల నుండి 240 కి పైగా సినిమాలను ప్రదర్శించింది. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్, సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి సంజయ్ జాజు , కమిటీ ఛైర్మన్ శేఖర్ కపూర్తో సహా అనేక మంది ప్రముఖులు హాజర వుతారు. ఈ వేడుకలో , సూపర్ స్టార్ రజనీకాంత్ 50 ఏళ్ల సినీ ప్రయాణాన్ని పురస్కరించుకుని సన్మానం చేస్తారు.

**NSD**

## FUR.REV TN-CYCLONE DITWAH

నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన 'దిత్వ' తుఫాను తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతం , పుదుచ్చేరి వైపు పయనిస్తోందని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఈ తుఫాను ప్రభావం వల్ల డిసెంబర్ 1వ తేదీ వరకు భారతదేశ తూర్పు తీరంలో భారీ వర్షాలు కురి స్తాయని పేర్కొంది. దక్షిణాది రాష్ట్రాలలో భారీ వర్షాలు , ఉరుములతో కూడిన జల్లులు , బలమైన గాలులు వీచే అవకాశం ఉంద ని కూడా ఆ శాఖ తెలియజేసింది . తమిళనాడులోని దక్షిణ జిల్లాలైన తూత్తుకుడితో సహా పలు ప్రాంతాల్లో గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. 'దిత్వ' తుఫాను రాష్ట్ర తీర ప్రాంతాలకు సమీపిస్తున్న నేపథ్యంలో , రాబోయే 48 గంటల్లో రామనాథపురం, మన్నార్ సింధుశాఖ ప్రాంతాలలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. రాబోయే రెండు రోజుల్లో తిరువళ్లూరు, చెన్నై, చెంగల్పేట్, కాంచీపురం, రాణిపేట్ జిల్లాల్లో కూడా భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నందు వల్ల జాలర్లు సముద్రంలోకి చేపల వేటకు వెళ్లవద్దని సూచించిం ది. పాంబన్, తూత్తుకుడి, నాగపట్నం, కారైకాల్ పోర్టులలో 4వ నంబర్ ప్రమాద హెచ్చరిక ను జారీ చేశారు. అత్యవసర పరిస్థితులు తలెత్తితే తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులకు సూచించారు.

NSD

## IIT-HYDERABAD

ఐఐటీ-హైదరాబాద్ వచ్చే నెల 4 నుంచి మూడు రోజుల పాటు దేశంలోనే అతిపెద్ద మెటలర్జిస్టులు, మెటీరియల్ సైంటిస్టుల సమ్మేళనానికి ఆతిథ్యం ఇవ్వనుంది.
ఐఐటీ-హైదరాబాద్ డైరెక్టర్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెటల్స్ (ఐఐఎం) అధ్యక్షులు ప్రొఫెసర్ బి.ఎస్. మూర్తి మాట్లాడుతూ ... ప్రముఖ నిపుణులు పరిశోధకులు ఇచ్చే ప్రెజెంటేషన్ల ద్వారా ఈ సమావేశం పరిశ్రమల, విద్యాసంస్థల బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందన్నారు. ఈ మూడు రోజుల కార్యక్రమంలో ఐఐఎం 79వ వార్షిక సాంకేతిక సమావేశం, కీలక ఖనిజాలపై అంతర్జాతీయ సదస్సు లను నిర్వహిస్తారు. తమ పరిశోధనా పత్రాలను సమర్పించే విద్యార్థులతో సహా సుమారు 16 వందల మంది ఈ సదస్సులో పాల్గొంటారని తెలిపారు. 14 సెషన్లలో 400 పైగా మౌఖిక ప్రెజెంటేషన్లు ఉంటాయన్నారు.

**సౌండ్‌బైట్ - ప్రొఫెసర్ మూర్తి**

**NSD**

## SHAH-JYOTOBA PHULE

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు మహాత్మా జ్యోతిబా పూలే వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించారు. జ్యోతిబా పూలే గొప్ప సంఘ సంస్కర్త అని, విద్యను సామాజిక మార్పుకు కేంద్రంగా భావించారని సామాజిక మాధ్యమ పోస్టులో అమిత్ షా పేర్కొన్నారు. పూలే మహిళలను ఆధునిక విద్యను అభ్యసించడానికి ప్రేరేపించడమే కాకుండా , సమాజాన్ని సామాజిక దురాచారాల నుండి విముక్తం చేయడానికి నిరంతర ప్రయత్నాలు చేశారని అమిత్ షా తెలిపారు. జ్యోతిబా పూలే స్థాపించిన 'సత్యశోధక్ సమాజ్ ' సమానత్వం, సామాజిక న్యాయం కోసం బలంగా నినదించిందని, సమగ్ర దేశ నిర్మాణానికి మార్గం సుగమం చేసిందని హోం మంత్రి అమిత్ షా అన్నారు.

NSD

## PM - MANN KI BAAT

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం ఈనెల 30 వ తేదీ ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం

అవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 128 వ సంచిక. ఈ కార్యక్రమానికి సంబంధించి తమ ఆలోచనలను, సూచనలను ప్రజలు టోల్ ఫ్రీ నంబర్ 1800-11-7800, నరేంద్రమోడీ యాప్ లేదా మైగవ్ ఓపెన్ ఫోరం ద్వారా ఆన్‌లైన్‌లో పంచుకోవచ్చు. ప్రజలు 1-9-2-2 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇచ్చి, SMSలో వచ్చిన లింక్‌ను అనుసరించి ప్రధానమంత్రికి నేరుగా తమ సూచనలను తెలియజేయడానికి ఈరోజు చివరి తేది.

**NSD**

**SHUKLA MP-I 28.11.2025**

**PRESIDENT LUCKNOW**

President Droupadi Murmu will visit Lucknow today where she will take part in two functions. President will grace the launch ceremony of the Brahma Kumaris' annual theme for 2025-26, 'Meditation for World Unity and Trust'. On the same day, the President will grace the closing ceremony of the diamond jubilee celebrations of Bharat Scouts and Guides and address its 19th National Jamboree.

Additional general secretary of Brahma Kumaris' Dr. Mrityunjay informed that after the launching the President will also do meditation at the training centre and distribute Flag and Kalash to 5 women and 5 men each. He said that after this state level launching, various programs will be organized across the state on the theme for 2025-26, that is 'Meditation for World Unity and Trust'. Later in the afternoon, President will address the valedictory session of the diamond jubilee celebrations of Bharat Scouts and Guides and address its 19th National Jamboree. After a gap of 61 years, the event is being held in Lucknow. Around 33,000 Scouts, Guides, Rovers, and Rangers from various Indian states, along with over 1,500 youth delegates from the Asia-Pacific region, including the Maldives, Nepal, Sri Lanka, and Saudi Arabia, are participating in the event.

**CB/SUSHIL TIWARI/LUCKNOW/MAIL/0354**

**SHUKLA MP-I 28.11.2025**

**PM VISIT- KARNATAKA AND GOA**

Prime Minister Narendra Modi will visit Karnataka and Goa today. Mr Modi is scheduled to visit Sri Krishna Matha in Udupi, Karnataka and participate in the Laksha Kantha Gita Parayana programme. He will also inaugurate Suvarna Teertha Mantapa located in front of the Krishna sanctum,

and dedicate the Kanaka Kavacha for the sacred Kanakana Kindi.

Later the Prime Minister will participate in 550th Year Celebrations of Shree Samsthan Gokarn Partagali Jeevottam Math in Goa on the occasion of Sardha Panchashatamanotsava. Mr Modi will unveil a 77 feet statue of Shri Ram, made up of bronze at the math and inaugurate Ramayana Theme Park Garden. On the occasion, the Prime Minister will also address the gathering and release the special postal stamp and a commemorative coin.

**CB/SHIVANG/ANKIT/0454**

**SHUKLA MP-I 28.11.2025**
**PM - CHHATTISGARH**

Prime Minister Narendra Modi will be on a two-day visit to Chhattisgarh beginning tomorrow. The Prime Minister will participate in the 60th edition of the All India Conference of Director Generals/Inspector Generals of Police. The three-day conference, which will begin today in Raipur, aims to review the progress achieved in addressing key policing challenges so far and to outline a forward-looking roadmap for building a Surakshit Bharat in alignment with the national vision of Viksit Bharat. Mr Modi will also confer the President's Police Medals for distinguished service. The conference will also be attended by Union Home Minister Amit Shah, National Security Adviser Ajit Doval and Minister of State for Home Affairs Bandi Sanjay Kumar.
**CB/SHIVANG/ANKIT/0500**

**SHUKLA::ANJALI MP-I 28.11.2025**
**IFFI**

The 56th International Film Festival of India (IFFI) 2025 will conclude today in Goa with a grand closing ceremony, paying tribute to the legendary actor Dharmendra. The festival, which began on November 20, showcased over 240 films from 81 countries, highlighting the best of global cinema. More from our correspondent:

**[V/C SAIRA]**

***IFFI 2025 is heading towards its closing ceremony today, which will be attended by Chief Minister Pramod Sawant, Secretary, Ministry of I&B, Sanjay Jaju and festival chairman, Shekhar Kapur among a host of other important dignitaries. The ceremony will also felicitate superstar Rajinikanth, celebrating 50-years of his cinematic journey. The festival featured: Over 240***

***films from 81 countries; a number of masterclasses were held during the festival that brought insights from industry experts, including Shekhar Kapur, Raj Kumar Hirani, Amir Khan, Ramesh Sippy, Muzaffar Ali, Nagarjuna among others. Cinematic legends like Guru Dutt, Raj Khosla, and Ritwik Ghatak were honoured as well. Recognizing excellence in cinema, the Golden Peacock award, The Silver Peacock award and the ICFT UNESCO film award will also be given tonight. Everyone is waiting to know which film will bag the Golden Peacock! The 56th edition of IFFI was indeed a testament to the power of cinema, bringing together filmmakers, actors, and enthusiasts from around the world. With Adarsh and Nikhil, This is Saira Mujtaba***

**SAIRA MUJTABA/GOA/MAIL/0700**

**NEELAM DP-I 28.11.2025**

**GOYAL- FICCI (EARLY)**

Union Minister of Commerce and Industry, Piyush Goyal said that Atmanirbhar Bharat has now become a collective national mission, with every countrymen contributing in their own way to this vision and journey. Addressing the 98th Annual General Meeting of Industry chamber FICCI in New Delhi today, Mr Goyal said that Prime Minister Narendra Modi brought the vision of self-reliance to the centre of India's economic progress. The Minister said that the theme FICCI has chosen today for the AGM resonates perfectly with Mahatma Gandhi's vision of a self-reliant economic powerhouse.

**S/B - PIYUSH GOYAL**

**https://x.com/DoC_GoI/status/1994279417015636424?s=20**

Mr Goyal noted that Foreign Trade Investment (FTA) has helped to increase business scope and investment. He added that the country’s research, development and innovation sector is growing at a fast pace, noting that focusing on skilling in emerging technologies among youth can be a game changer for India’s economy.

**<><> DIPENDRA/PH/DRISHTI/ ANKIT/ 1148 HRS**

**NEELAM DP-I 28.11.2025**
**RAJNATH CDD**

Raksha Mantri Rajnath Singh has said that today India is shaping global discussions, and countries across the Indo-Pacific and the Global South look to India as a reliable partner. Addressing the Chanakya Defence Dialogue (CDD) 2025, Mr. Singh said, in this changing global environment, India's place is also undergoing transformation. He underscored that our expanding economy, cutting-edge technological progress, and steadfast commitment to principled diplomacy have enabled us to emerge as a voice of balance, stability, and responsibility.

**(S/B Rajnath Singh: <https://www.youtube.com/watch?v=IEYV_YgoY98>)**

The Raksha Mantri said, India has always believed in peace and dialogue, and it remains committed to that approach, but when it comes to the sovereignty of the nation and the security of the countrymen, it does not compromise. He said that the country's Armed Forces have shown again and again that they are capable and ready.

**(S/B: Rajnath Singh)**

Mr. Singh also said that Viksit Bharat is not possible without a Surakshit Bharat and Surakshit Bharat is impossible without a Sashakt Bharat. CDD-2025 is being organized under the theme "Reform to Transform: Sashakt, Surakshit aur Viksit Bharat." President Droupadi Murmu addressed the inaugural session of the two-day event yesterday. The event brought together national and international experts to deliberate on defence reforms, technological transformation, civil-military integration, and India's emerging security priorities in the run-up to Viksit Bharat by 2047.

**<><>AKSHIT/PHONE/ANKIT/1159 HRS**

**SHUKLA::ANJALI MP-I 28.11.2025**
**IIT-HYDERABAD**

IIT -Hyderabad will be hosting the country's biggest gatherings of metallurgists and materials scientists at its campus from 4th -6th next month. IIT-Hyderabad director and President of Indian Institute of Metals (IIM) Prof. B.S. Murty said the conference will deepen industry-academia ties through presentations by leading experts and researchers. Briefing the media in

Hyderabad last late evening, he said the three-day event combines the 79th annual technical meeting of the IIM and an international conference on advanced materials and critical minerals for energy transition. He further said about 1600 participants, including a large number of students presenting their work. There will be over 400 oral presentations in 14 parallel sessions.

**(Soundbyte- Prof Murthy)**

Dr S.V.S. Narayana Murty, vice-president of the IIM and CMD of Mishra Dhatu Nigam said the events will set the stage for meaningful discussions among stakeholders to advance self-sustainability.

**MS LAKSHMI/HYDERABAD/MAIL/0651**
**SHUKLA::ANJALI MP-I 28.11.2025**
**FUR. REV. TN - CYCLONE DITWAH**

India Meteorological Department (IMD) has said that cyclone Ditwah has developed in southwest Bay of Bengal and heading towards Tamil Nadu, coastal Andhra and Puducherry. IMD said the cyclone will bring heavy rainfall to eastern coast of India till December 1. Heavy rain, thunderstorms and strong winds are expected across southern states. More from our correspondent:

**[V/C- JOY]**

***In Tamilnadu southern districts including Thoothukudi have been receiving continuous rains in the past week. Now with Cyclone Ditwah approaching the coasts of the State, the weather department has predicted heavy to extremely heavy rainfall to some areas of the Delta districts and Ramanthapuram and gulf of Mannar for the next 48 hours. Tiruvallur, Chennai, Chengalpet, Kancheepuram and Ranipet distrcts are also likely to witness heavy to very heavy rains during the next two days. Due to the squally winds fishermen have been advised not to venture into the Sea .Local warning Signal Number 4 has been hoisted at Pamban, Thoothukudi, Nagapattinam and Karaikal Ports. Due to squally weather, trains at Rameswaram Pamban have been going slow.Executive engineers of the public water resources department in delta areas and Northern districts have been asked to monitor the water levels in irrigation canals and reservoirs and alert the concerned authorities. Already surplus water in canals have been released as a safety measure with the prediction of heavy rains. District authorities have been advised to take***

***immediate remedial steps in case of emergency. Joy/Chennai***

**JOY/CHENNAI/MAIL/0716**

**SHUKLA DP-I 28.11.2025**

**SHAH- JYOTIBA PHULE**

Union Home Minister Amit Shah paid tribute to Mahatma Jyotiba Phule on his death anniversary today. In a social media post, Mr Shah said that Jyotiba Phule was a great social reformer who considered education the pivot of social change. The Home Minister added that he not only inspired women to pursue modern education but also made continuous efforts to free society from social evils. He further said that Satyashodhak Samaj, founded by Jyotiba Phule became a vocal voice for equality and social justice and paved the way for holistic nation-building.

**SHIVANG/ANKIT/0915 HRS**